

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 2 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 11




## భారత్ వికసిత్ పద్దు

రైతులకు తీపి కబురు... యువశక్తి బడ్జెట్

నైపుణ్యాలు, పరిశ్రమల పై దృష్టి...కెమికల్ పార్కులు, తయారీకి ప్రోత్సాహం

విద్య, వైద్య సేవల పై సుంకాల తగ్గుదల

యువత ఆకాంక్షలకు అద్దం పట్టేలా రూపకల్పన

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

పార్లమెంట్ లో ఆర్థిక బిల్లు పద్దు ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి

5 లో

## బుజ్జగింపులు... బేరసారాలు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్, ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసిన క్రమంలో ఆసమ్మతి పోరుపై పార్టీలు దృష్టి సారించాయి. టికెట్ దక్కని ఆశావహులు, రెబల్స్ బెడద ఇప్పుడు పార్టీలకు సవాల్ గా మారింది. నామినేషన్ల దాఖలుతో ప్రతి డివిజన్ , వార్డులో పోటీ స్వరూపం స్పష్టమైంది. అయితే పార్టీలు ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు రంగంలోకి దిగడంతో సమీకరణలు తారుమారయ్యాయి మిగతా 2లో..

అభ్యర్థులకు తలనొప్పిగా మారిన రెబల్స్

ఒకే పార్టీ నుంచి ఇద్దరు, ముగ్గురు బరిలో

## ప్రజా ప్రభుత్వం పై బిఆర్ఎస్ అసత్యపు ప్రచారం మానుకోవాలి

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

ప్రతి కార్యకర్త అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

రోడ్డు రవాణా శాఖ,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



2 లో

## ఆదివాసి బిడ్డను.. పారిపోయే రకాన్ని కాదు

ప్రజల కోసం భక్తుల కోసం పంతం నెగ్గించుకునే రకాన్ని

మేడారంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తప్పుడు ప్రచారంపై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క

2 లో



## మేడారంలో ఎండిపోతున్న లక్ష్యం



2 లో

ప్రధాన ద్వారం సమీపంలో మోడువారిన మొక్కలు

లక్షలు వెచ్చించి చేసిన అభివృద్ధి పనులను గాలికి వదిలేసిన అధికార యంత్రాంగం

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామనికలెక్టర్ వెల్లడించారు.

## తేలు కుట్టి యువకుడు మృతి



గూడూరు ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్( సూర్య): మండలంలోని వట్టే వాగు చింతగట్టు సమీపంలో సమ్మక్కసారలమ్మ జాతరవద్ద రెడ్యాల గ్రామానికి కిన్నెర క్రిష్ కుమార్ అడవిలో వంట చేసుకొనే ప్రదేశాన్ని శుభ్రం చేస్తుండగా తేలు కుట్టింది అస్వస్థ గురుకోవడంతో గూడూరు మండల కేంద్రంలో వైద్యం చేయించుకొని ఇంటికి వెళ్లగా వాంతులు విరోచనాలు కావడంతో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందాడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

## ప్రజా ప్రభుత్వం పై బిఆర్ ఎస్ అసత్యపు ప్రచారం మానుకొవాలి




మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవ రి01మేజర్ న్యూస్) :ప్రజా ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలని రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్, కేసముద్రం మున్సిపాలిటీల సన్నాహక సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశాడని అన్నారు. అంతేకాకుండా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, సొంత అల్లుడి ఫోన్లను సైతం టాపింగ్ చేసిన ఘనుడు కేసిఆర్ అని అన్నారు.కేసిఆర్ చేసి అక్రమాలకు శిక్ష తప్పదని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొంటున్నారని,ఆ కేసు కు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కావాలనే బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే అన్ని స్థానాలను కైవసం చేసుకొని, కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్,కోరం కనకయ్య, డిసిసి అధ్యక్షురాలు భూక్యా ఉమా, కొత్తగూడెం డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న, కాంగ్రెస్ నాయకులు,పోటి చేసే అభ్యర్థులు,మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో ఎండిపోతున్న లక్ష్యం

మంగపేట/మేడారం, ఫిబ్రవరి 01, సూర్య(మేజర్ న్యూస్):లక్షలు వెచ్చించి మేడారంలో చేసిన అభివృద్ధి పనులను జాతర ముగియడంతో అధికార యంత్రాంగం గాలికి వదిలేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 251 కోట్లు మేడారం జాతర అభివృద్ధికి కేటాయించి, పలు రకాల పనులు చేసినప్పటికీ , అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని భక్తులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమ్మక్క , సారలమ్మ తల్లుల గద్దెల సమీపంలో ఉన్న ప్రధాన ద్వారాల ముందు పెంచుతున్న మొక్కలకు కనీసం నీళ్లు పట్టె దిక్కులేకపోవడంతో , ఎండిపోయి మోడుగా దర్శనం ఇస్తున్నాయి. జాతర ముగిసినప్పటికి వేలాదిగా భక్తులు, తల్లులను దర్శింకునేందుకు కొనసాగుతున్నారు. కానీ పంచాయతీ రాజ్ శాఖ అధికారులు అభివృద్ధి పనులలో భాగం అయిన మొక్కలకు కనీసం నీళ్లు కూడా పట్టకుండా చేతులు ఎత్తేయడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఈ విషయం పై దృష్టి సారించాలని మేడారం భక్తులు మరియు ప్రజలు కోరుతున్నారు.



# బుజ్జగింపులు... బేరసారాలు

మొదటి పేజీ తరువాయి.

ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఒక్కో చోట పార్టీ అభ్యర్థి తో పాటు రెబల్ అభ్యర్థి పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఓట్ల విభజన తప్పదన్న ఆందోళన నాయకత్వాల్లో కనిపిస్తుంది. దీంతో బీ ఫారం అందించే లోపు పార్టీలో నెలకొన్న ఆసమ్మతిని సరి చేసి అభ్యర్థులను గెలుపు బాటలో నిలపాలన్న లక్ష్యంతో పార్టీ నేతలు బుజ్జగింపులు, బేరసారాలకు తెర తీశారు. ఈ క్రమంలోనే తమ పార్టీ అభ్యర్థులు ఎంత మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారి తో ఎంత మంది రెబల్స్ ఉన్నారన్న అంశం పై దృష్టి సారించారు.

### బుజ్జగింపులు..

సగటున ఒక వార్డులో ఐదు నుంచి పది మంది చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో వీలైనంత మంది పోటీదారులను తప్పించేందుకు అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నా రు. 1200 లోపు ఓట్లున్న చోట కూడా ఐదుగురు బరిలో ఉంటే గెలుపోటములు తారుమారు అవుతాయనే ఉద్దేశంతో బుజ్జగింపుల పర్వం ఊపందుకుంది. రెబల్స్ ను అదుపులోకి తెచ్చేందుకు నేతలు రంగంలోకి దిగారు. కొందరికి భవిష్యత్తులో పదవులు , హోదా లపై హామి ఇస్తుండగా , మరి కొందరు పార్టీ క్రమశిక్షణ పేరుతో వెనక్కి తగ్గమని కోరుతున్నారని తెలిసింది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎక్కువ ఓట్లున్న వర్గానికి చెందిన అ భ్యర్థి పోటీలో ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. కొన్ని చోట్ల సినియర్ నేత లు నేరుగా జోక్యం చేసుకొని రాజీ ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా చాలా మంది ఆశావహులు వెనక్కి తగ్గేందుకు సిద్దంగా లేరని సమాచారం . దీంతో నామినేషన్లు వేసిన రెబల్స్ బరిలో నుంచి తప్పుకునేలా వారిని ఒప్పించేందుకు వారెక్కడున్నారో ఎలాగోలా తెలుసుకుని పోటీ దారులు స్వయంగా కలుస్తున్నారు. వారి బంధువులు, సన్నిహితుల నుంచి కూడా పోటీలో ఉండ వద్దని చెప్పిస్తున్నారు. ప్రతి ఓటూ కీలకమైందని భావిస్తుండటం తో వీలైనంత వరకు ఎక్కువ మంది పోటీలో ఉండకుండా చూడాలని ప్రధాన పార్టీల మద్దతుదారులు చూస్తున్నారు. ఇందుకు కోసం కొందరు నామినేషన్ వేసిన వారి పలుకుబడి ని తెలుసుకుని నజరానా ఇస్తూ పోటీ నుంచి విరమించేలా పకడ్బందీ వ్యూహాలు అమలు చేస్తున్నారు. అభ్యర్థుల సామజిక స్థితిగతులు , అతడి సామాజిక వర్గంలో ఎన్ని ఓట్లు ఉన్నాయి , ఎంత ఖర్చు పెట్టగలుతారు తదితర విషయాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. అలాంటి వారిని గురించి తగిన హామిలిచ్చి పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. కొన్ని వార్డుల్లో సామాజిక వర్గం ఓట్లు దండిగా ఉన్న అభ్యర్థులు మెట్టు దిగేది లేదని , పోటీ చేసి తీరుతామని భీష్మించుకూర్చున్నారు. ఇలాంటి వారి విషయంలో పార్టీ సినియర్లు కూడా ఏమి చేయలేని అయోమయంలో ఉన్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో బుజ్జగింపు ప్రయత్నాలు ఫలిస్తాయా రెబల్స్ పోటీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తుందా అనేది వేచి చూడాల్సిందే.

# ఆదివాసి బిడ్డను.. పారిపోయే రకాన్ని కాదు

తాడ్వాయి ఫిబ్రవరి 01మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా తనపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు.మనసా-వాచా-కర్మణా చిత్తశుద్ధితో ఆదివాసీల అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం పరితపించే ఆదివాసి బిడ్డను తాను అని పేర్కొన్నారు. తాను పారిపోయే రకం కాదని, భక్తులు-ప్రజల కోసం పంతం నెగ్గించుకునే రకమని స్పష్టం చేశారు.ఆదివాసి అస్తిత్వం,తల్లుల పట్ల అచంచల భక్తి తన జీవన విధానమని, మేడారం జాతర దిగ్విజయాన్ని జీర్ణించుకోలేక కొందరు చేసే కుట్రలకు భయపడబోనని మంత్రి తెలిపారు.జాతరను విజయవంతంగా నిర్వహించినట్లే, జాతర అనంతరం చేపట్టాల్సిన పనులన్నీ సమర్థంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఐదువేలకు పైగా పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి మేడారం పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.వీఐపీల అధిక రాకపోకల కారణంగా కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడిన మాట వాస్తవమేనని, ఆ సమయంలో ఆర్టీసీ బస్సులు కూడా చిక్కుకుపోయాయని మంత్రి వివరించారు.అయితే గట్టమ్మ దేవాలయం వద్ద ట్రాఫిక్ జామ్ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, గట్టమ్మ దర్శనం అనంతరం సమ్మక్కకు వచ్చే సంప్రదాయం దృష్టిలో ఉంచుకుని అక్కడ సజావుగా రాకపోకలు కొనసాగించగలిగామని చెప్పారు. ఈసారి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించగలిగామని భక్తితో పాటు బాధ్యత, సంయమనం పాటిస్తూ దర్శనాలకు రావాలన్న ప్రభుత్వ విజ్ఞప్తి ఫలించిందని, అందుకే జాతర బ్రహ్మాండంగా సాగిందని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క-సారలమ్మలతో తమకు భావోద్వేగ బంధం ఉందని, అందుకే ప్రతి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించామని చెప్పారు.గుడి నిర్మాణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందని,జాతరకు ముందే శాశ్వత నిర్మాణ పనులు పూర్తి కావడం వల్లే భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిందని తెలిపారు. గతంలో జాతరకు ముందు రోజుకు ఒకటి-రెండు లక్షల మంది మాత్రమే వచ్చేవారని, కొత్త గుడి నిర్మాణం అనంతరం ఒక్క రోజులోనే ఎనిమిది లక్షల మంది వరకు భక్తులు తరలివచ్చారని చెప్పారు. తాత్కాలిక ఏర్పాట్లకు బదులు శాశ్వత ఏర్పాట్లు చేయడం వల్లే ఈ రద్దీ సాధ్యమైందని వివరించారు. త్రాగునీరు, టాయిలెట్లు ముందస్తుగానే సిద్ధం చేశామని తెలిపారు.సమ్మక్కను సకాలంలో గద్దెలపైకి తీసుకురావడంలో పూజారులు సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది కొత్త పోలీస్ సిబ్బంది పూజారులను గుర్తించలేక పొరపాటు జరిగిందని, అది ఉద్దేశపూర్వకమైంది కాదని స్పష్టం చేశారు.క్యాబినెట్ ఒకరోజు మేడారంలోనే ఉండి నిర్ణయాలు తీసుకోవడం చరిత్రాత్మకమని మంత్రి పేర్కొన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శుక్రవారం వీఐపీ తాకిడి ఎక్కువగా ఉండటంతో కొందరు వీఐపీలు 30 నుంచి 40 వాహనాలతో రావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని, ఆ సమయంలో కూడా రాజకీయాలు చేయడానికి కొందరు ప్రయత్నించారని విమర్శించారు.సాధారణ భక్తులు పూర్తి స్థాయిలో సహకరించడంతో పసర దారిలో ట్రాఫిక్ జామ్ లేకుండా నిర్వహించగలిగామని చెప్పారు. భక్తులు సజా వుగా దర్శనాలు చేసుకుని ఆనందంతో తిరిగివెళ్లారని, కొంతమంది భక్తు లకు కలిగిన అసౌకర్యానికి ప్రభుత్వం చింతిస్తున్నదని ఈ జాతర అనుభవాల ఆధారంగా వచ్చే జాతరలో ట్రాఫిక్ జామ్ పూర్తిగా లేకుండా మరింత పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తల్లుల జనప్రవేశం నుంచి వనప్రవేశం వరకు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించామని, ఆ అప్రమత్తత వల్లే కోట్లాది మంది భక్తులు వచ్చినా సజావుగా దర్శనాలు సాధ్యమయ్యాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మేడారం జాతరలో ప్రమాదాలు జరుగుతాయని కొందరు స్వామీజీలు తప్పుడు ప్రచారాలు చేశారని, సమ్మక్క-సారలమ్మలపై ప్రజల్లో పెరుగుతున్న భక్తిని కొందరు తట్టుకోలేకపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు.

# రాజకీయ కక్ష్యతోనే కె.సి.ఆర్ కు సిట్ నోటీసులు



### కొనయమాకుల క్రాస్ వద్ద బిఆర్ఎస్ శ్రేణుల నిరసన సీఎం కు వ్యతిరేకంగా నినాదాలు

గీసుగొండ ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ (సూర్య): రాజకీయ కక్ష్యతోనే మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇచ్చారని మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్ అన్నారు.కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం కొనయమాకుల క్రాస్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ పై అక్రమ కేసులు, సిట్ నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా మండిపడ్డారు.ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు తెలంగాణ మొదటి ముఖ్య మంత్రి,బీ.ఆర్.ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కు సిట్ నోటీసులు బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెట్టి కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుం దన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా వేణుగోపాల్ రెడ్డి,నా యకులు బోడకుంట్ల ప్రకాష్,ముంత రాజయ్య యాదవ్, జక్కు మురళి,పోగుల యుగంధర్,గుర్రం రఘు,పసుల రాజేందర్,కోట ప్రమోద్,శోభన్ బాబు,భీం రావు,మంద రాజేందర్,గోనె నాగరాజు,అజార్,జహీర్ పాల్గొన్నారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సిట్ విచారణ

### కక్ష సాధింపు రాజకీయాలకు మూల్యం చెల్లించక తప్పదు
### మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్

నెక్కొండ ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో తమ వైఫల్యాలను కప్పించుకునేందుకే సిట్ విచారణలతో కొత్త అంకానికి తెరలేపిందని నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ ఆరోపించారు. టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కక్ష సాయిబు చర్యలను మానుకోక పోయినట్లయితే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ పేరుతో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ నెక్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన కార్యక్రమం చేప ట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నల్ల జెండాలతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. కేసీఆర్ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని హెచ్చరించారు.రెండు సంవత్సరాల



క్రితం ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ పేరుతో కేసీఆర్తో పాటు బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి నోటీసులు జారీ చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. నిన్న జరిగిన మేడారం సమ్మక్క సారక్క జాతరలో భక్తులు ఎదుర్కొన్న సమస్యలను దాచిపెట్టేందుకు పోలీస్ విచారణ పేరుతో కేసీఆర్ను ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు.మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య మాట్లాడుతూ పాలన చేయలేక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించేందుకు కేసీఆర్పై రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని, ఈ చర్యలను బీఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదన్నారు.కేసీఆర్ జోలికి వస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ నబి, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్, నాయకులు సూరం రాజి రెడ్డి, దొనెకన సారంగపాణి, కటుకూరి నరేందర్ రెడ్డి, బొల్లెబోయిన వీరస్వామి, వడ్డే సురేష్, దాసరి శ్రీనివాస్, కారింగుల సురేష్, వాగ్య నాయక్, మాదాసు రవి, యాసం బాలకిషన్, లింగ్యా నాయక్లతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## బోర్ల గూడెంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

మహా ముత్తారం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు గురి చేస్తూ సీట్ విచారణకు వ్యతిరేకంగా టిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు మహాముత్తారం మండల బోర్ల గూడెంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బోర్ల గూడెం చౌరస్తాలో దహనం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ప్రజలపై చేస్తున్న అరాచకాలపై నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు జాటోత్ జయపాల్ నాయక్, వజనపల్లి సర్పంచ్ జాగరి మహేష్, నిమ్మగూడెం సర్పంచ్ జాడి రాజేష్, స్తంభంపల్లి(పిపి) సర్పంచ్ జాడీ కీర్తన శ్రీనివాస్, జాటోత్ రూప నాయక్, బొబ్బిలి వెంకటయ్య, ఠాకూర్ శ్రీ హర్ష, వాసంపల్లి మహేష్, వావిళ్ళ చంద్రయ్య ఇనుముల మల్లేష్, వావిళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారిని పోలీసులు అరెస్ట్ చేసి మహముత్తారం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## సాగరం లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

### కెసిఆర్ ను విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తే సహించబోము బిఆర్ఎస్ కార్యకర్తల హెచ్చరిక



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ను సిట్ విచారణ పేరుతో రాజకీయ వేధింపులకు గురిచేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండలంలోని సాగరం గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వ దిష్టి బొమ్మకు నిప్పంటించి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాల నడుమ దహనం చేశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం యూనివర్సిటీ నాయకులు పిన్నింటి విజయ్ కుమార్ మాట్లాడుతూ మార్పు పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి, వంద రోజుల్లో అమలుచేస్తామని ఆరు గ్యారంటీలను ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఇంకా రైతు బంధు, మహిళలకు 2500, పూర్తి రుణమాఫీ వంటి 420 హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై ఇప్పటికే విద్యుత్ విచారణ కమిషన్, కాళేశ్వరం కమీషన్ల పేరుతో కక్ష సాధింపు చర్యలకు పూనుకుని వాటి ద్వారా కేసిఆర్ ను పార్టీ నాయకత్వాన్ని ఏమీ చేయలేక ఫోన్ ట్యాపింగ్ అనే మరొక పసలేని కేసును ముందటేసుకుని ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తున్న ఉద్యమ పార్టీని వేదిస్తూ, ప్రభుత్వ వైఫల్యాల వైపు ప్రజల దృష్టిని మళ్లిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాక్షసనందం పొందుతుందని విజయ్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ నాట్లేసే సమయానికి రైతు బంధు పైసలేసి తమ బరువును మోసిన రైతుబంధు కేసీఆర్ ను నయవంచకుడు రేవంత్ రెడ్డి దొంగ కేసులతో విచారణ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని పలువురు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బోరగాని రాజేశ్వర్ రావు, యువ నాయకులు తాటికాయల అశోక్, కొడారి నాగరాజు, అభిలాష్,సురేష్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# విజవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు

### ఉత్సాహంగా.. ఉల్లాసంగా గ్రామీణ క్రీడా పోటీలు

గార్ల, 01 జనవరి సూర్య (మేజర్ న్యూస్) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎం పీ డీ ఓ మంగమ్మ ఆధ్వర్యంలో సీఎం-కప్ పోటీలను మండలంలోని మర్రిగూడెం, బుద్దారం పంచాయతీల పరిధిలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి మినీ స్టేడియంలో శనివారం పంచాయతీల సర్పంచ్ పార్వతి హతీరామ్, రాంసింగ్, రమేష్, ఎండీఓ మంగమ్మ, ఎంఆర్ఓ శారధ, ఎంఈఓ వీర భద్రరావు, ఎస్ ఐ సాయి కుమార్ రిబ్బన్ కట్ చేసి, లంచానంగా ప్రారంభించారు. అనంతరం క్రీడా కారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని-విద్యార్థుల్లో అన్యోన్నత, ఐఖ్యత భావాలు మెరుగు పడతాయాన్ని దీంతో పాటు ఆరోగ్యం చేకూరుతుందన్నారు. నాలుగు క్లస్టర్లలో గెలుపొందిన విజేతలకు ఈ ఒక్కరోజు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కొన సాగిన అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో క్రీడా కారులు ప్రతిభ కనపరిచి గెలుపొందారు. దీంతో మండల స్థాయి క్రీడా పోటీలు శనివారం రాత్రి



విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఉపాధ్యాయులు, క్రీడా కారులు తల్లి తండ్రులు, పలు గ్రామాల, తండాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పాల్గొన్నారు.









## చారిత్రాత్మక పరకాలను పూర్వ వైభవానికి తీసుకువస్తా

### పరకాల పట్టణ కేంద్రాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తా

### మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య: చారిత్రాత్మక పరకాలను పూర్వ వైభవానికి తీసుకువస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. అంతకు ముందు శ్రీ భక్త మార్కండేయ, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యేగా తనను గెలిపించడంలో పద్మశాలి కులస్తులది క్రియాశీలకమైన పాత్ర ఉందని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన పద్మశాలి సోదరులు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే విధమైన సహకారం అందించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు





కోసం కృషి చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒక ప్రత్యేకమైన డి పి ఆర్ వ్యవస్థతో మంచినీటి వ్యవస్థ, సిసి రోడ్, డ్రైనేజ్ వ్యవస్థ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని,ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్, సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు







## కేసీఆర్ కు సిట్ నోటీసుల పై నిరసన

### తెలంగాణ సమాజం కేసీఆర్ వెంటే ఉంది

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు

దంతాలపల్లి,ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ పేరుతో ఇబ్బంది పెడుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు ఆరోపించారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారిపై సిట్ విచారణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి డిఎస్ రెడ్యానాయక్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత ఆదేశాల మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు, తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తుందని, ప్రాణాలకు తెగించి కొట్లాడిన కేసీఆర్ను బద్నాం చేస్తుందని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ప్రభుత్వం తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజం కేసీఆర్ వెంటే ఉన్నదని, రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.కార్యక్రమంలో నాయకులు ఒలాద్రి మల్లారెడ్డి,వీరబోయిన కిషోర్, అంకం సోమేశ్వర్,తండా రాములు,అల్లం కృష్ణ,మంగి రామ్మూర్తి,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య: పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో పాత , కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తూ,పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ 22 వ వార్డు ఉపాధ్యక్షులు సాదు సురేష్, సాధు శంకర్, మడికొండ వంశీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్, ఎండి హైమద్, రాజ్ కుమార్,రమేష్ బిజెపి మైనారిటీ నాయకులు ఎండి సిరాజ్ , రావుల చిన్ని, బోయిన తిరుపతి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# తొర్రూరు మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



### గడప గడప ఝాన్సీ రెడ్డి ఎన్నికల ప్రచారం

### 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలంటు ఓటర్లకు విన్నపం

### టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య) : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లకావత్ శ్రేయ ఉమేష్ మెజార్టీతో గెలిపించాలంటు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గడపగడప ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆమె తెలిపారు. 16





వార్డులకు గాను 12 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని ఆమె గుర్తు చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా తొర్రూరు మున్సిపల్ కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కావున తొర్రూరు పట్టణ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తొర్రూరు పట్టణాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ లకావత్ శ్రేయ కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి వార్డు నాయకులు జీనుగా సురేందర్ రెడ్డి, వెలుగు మహేశ్వరి అలువాల సోమయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారత్ వికసిత్ పద్దు

## రైతులకు తీపి కబురు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్, వికసిత్ భారత్ లక్ష్యంగా తమ ప్రాధాన్యతలు ఉంటాయని ఆర్థిక శాఖ మంత్రి నిర్లమలా సీతారామన్ వెల్లడించారు. ఆదివారం 2025-26 వార్షిక బడ్జెట్ ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టారు. కేంద్ర బడ్జెట్ లో చిన్న, సన్న కారు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రాధాన్యమిచ్చామని ఆర్థిక మంత్రి తెలిపారు. అధిక దిగుబడి ఇచ్చే పంటలతో పాటు అధిక విలువైన పంటల దిశగా రైతులను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. కొబ్బరి ఉత్తప్తి పెంపునకు ప్రత్యేక ప్రోత్సాహక పథకం, కాయలు కాయని చెట్ల స్థానంలో కొత్త చెట్ల నాటకానిక ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ నేతల ముందస్తు అరెస్టులు



మహా ముత్తారం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సీట్ విచారణ కాంగ్రెస్ పార్టీ వేధింపులకు గురిచేస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తూన్న తీరును వ్యవహరిస్తూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్ల గూడెంలో బిఆర్ఎస్ పార్టీ పక్షాన తలపెట్టిన నిరసనకు ముందే మహాముత్తారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు అరెస్టు చేసిన వారిలో.బిఆర్ స్ పార్టీ అధ్యక్షులు మార్క రాము గౌడ్, బోర్ల గూడెం సర్పంచ్ అజ్మీర ధరమ్ సింగ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంట కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీపతి సురేష్ గౌడ్, బోర్ల గూడెం పార్టీ అధ్యక్షులు జాగరి మల్లేష్, యూత్ అధ్యక్షులు పంతకాని రాజు, పంగ సంపత్, సాంబరాజు చంద్రయ్య, జంగాపల్లి వెంకటరాజం పోరిక సమ్మయ్య లను అరెస్టు చేశారు. బోర్లగూడెం లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా బిఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేసి విజయవంతం చేశారు.

# కేసీఆర్ పై రాజకీయ వేధింపులు సరికాదు

### రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

### మహాదేవపూర్ లో బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

మహాదేవపూర్. ఫిబ్రవరి 1.మేజర్ న్యూస్ సూర్య: మాజీ ముఖ్యమంత్రి కే సీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు గురి చేస్తూ సిట్





విచారణకు వ్యతిరేకంగా మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతా ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు మహాదేవపూర్ మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. మండల కేంద్రంలోని మార్కెట్, బొమ్మపూర్ క్రాస్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.తెలంగాణా కోసం ప్రాణాలకు తెగించి తెలంగాణా రాష్ట్రాన్ని తెచ్చిన చంద్రశేఖర్ రావు పై అక్రమ కేసులు



పెట్టడం పట్ల వారు తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలను గాలికి వదిలేసి కే సీఆర్ పై అక్రమంగా రాజకీయ వేధింపులు, కేసులు పెట్టడం సరికాదన్నారు. సిట్ విచారణ పేరుతో వేదించడం ఉద్యమకారులపై కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని అన్నారు. ఆదివారం నాడు ముందస్తుగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు, మండల యూత్ అధ్యక్షులు అలీం, నాయకులు ప్రకాష్, శ్రీపతి బాపు, రాకేష్ లక్ష్మణ్, బాబురావు. నాయకులను అరెస్ట్ లు చేశారు.నిరసన కార్యక్రమం లో కేదారి గీతా, మనోహర్, రవీందర్ రావు, కళ్యాణ్, లక్ష్మణ్, లక్ష్మారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ కి ఫోన్ ట్యాపింగ్ పేరిట నోటీస్ ఇవ్వడంపై పెద్ద ఎత్తున నిరసన

## సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్: బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలను మానుకోక పోయినట్లయితే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక అప్పదని బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడవర్తి నరసింహమూర్తి అన్నారు ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ నుండి ఎన్టీఆర్ సెంటర్ వరకు నిరసన వ్యక్తం చేస్తూ సీఎం డాం డాం అంటూ మాకద్దురా నాయనా కాంగ్రెస్ పాలన అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ప్రధాన రహదారి పై కూర్చుని సుమారు గంటసేపు ఆందోళన వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు సీనియర్ నాయకులు గౌడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడో విదేశాల్లో ఉన్నటువంటి పోలీసు అధికారులను ఇన్ని రోజులు ఎందుకు తీసుకురాలేదో ప్రజలే



గమనిస్తున్నారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి కనుక సిట్ నోటీసుల పేరుతో ప్రజలను పక్కదారి పట్టించి ఓట్లు దండుకుందాం అని దురుద్దేశంతో మొన్న కేటీఆర్ నిన్న హరీష్ రావు ఇవాళ తెలంగాణ జాతిపిత తెలంగాణ తెచ్చిన మొనగాడు మొగోడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించినటువంటి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి సిట్ నోటీస్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ ఎంతగా దిగజారిపోయి రాజకీయాలు చేస్తున్నారో అర్థం అవుతుంది. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు వచ్చే మున్సిపల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని తెలియజేశారు. తదుపరి మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేతకాక కాంగ్రెస్ మంత్రులలో సఖ్యత లేక బొగ్గు కుంభకోణంలో మంత్రులకు ప్రభుత్వానికి మసి అంటుతుందని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారు ఎందుకంటే అటు చూస్తే



ఉపముఖ్యమంత్రి ఒక స్టేట్మెంట్ ఇస్తాడు ఏమని నాపై రాస్తున్న రాతల వెనుక ఏ గద్దలు ఏ ప్రముఖులు ఉన్నారో నాకు తెలుసని ఆయన మాటలకు అర్థాలు కాంగ్రెస్ పార్టీలో ఏ ముఖ్యమైన నాయకుడు ప్రముఖ మీడియా సంస్థ అడ్డుపెట్టుకొని రాపిస్తున్నారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు కాంగ్రెస్ నాయకులకు తెలుసు మరోవైపు బొగ్గు కుంభకోణం బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై వార్తలు రాకుండా ఉండాలంటే ఏదో ఒకటి మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో సిట్ నోటీసులతో రాజకీయం చేసి రాష్ట్ర మీడియా మొత్తం బిఆర్ఎస్ వైపు తిప్పే ప్రయత్నం చేస్తున్నారు అసలు ఫోన్ ట్యాపింగు ఎవరికి సంబంధించినది ముఖ్యమంత్రి కేం సంబంధం ఫోను టాపింగ్ చేసినటువంటి పోలీసు ఉన్నతాధికారులను విచారించాలి. అది చేతకాక ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ వైపు మీడియాను తిప్పేసి చేతులు దులిపేసుకుంటదామని అనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు గమనిస్తున్నారు. మొన్న జరిగినటువంటి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేకపోయినప్పటికీ బిఆర్ఎస్ పార్టీకి అధిక స్థానాలను ప్రజలు కట్టబెట్టారు ఇప్పుడు మున్సిపల్





ఎలక్షన్లు వచ్చాయి ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉంటుంది గనక తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ స్థానాలను బి ఆర్ఎస్ పార్టీ గెలుచుకొని కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టెం రవికుమార్, వేల్పూరి లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధి డర్ర దామోదర్, యువ



నాయకులు చెరుకూరి సతీష్, బట్ట నాగేంద్ర, గడ్డం వివేక్, సీనియర్ నాయకులు శాంతమూర్తి యాదవ్, ఆలుబాక సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి,వి ఆర్ కె పురం సర్పంచ్ రమ్య, వీరభద్రారం సర్పంచ్ సోలం ఓంపతి, సూరవేడు సర్పంచ్ ఇర్ప మురళి, మాజీ సర్పంచులు పూనెం శ్రీదేవి, సూరి బాబు, వి ఆర్ కె పురం ఉప సర్పంచ్ రాజేశ్వరి, ఆలుబాక ఉప సర్పంచ్ లాలయ్య, బోదాపురం ఉపసర్పంచ్ ఇర్ప మురళి, వార్డు మెంబర్లు ప్రశాంత్, రమాదేవి, మంగవేణి ,సమ్మక్క, జ్యోతి, భాగ్యమ్మ, మల్లయ్య, నాయకులు తోట ప్రశాంత్, సమ్మయ్య, నాగేశ్వర్ రెడ్డి, రాజు, మల్లికార్జున్, వినోద్, గోపి, సుధాకర్, రామకృష్ణ, జానకమ్మ, కృష్ణవేణి, రమ్య ,పాల్గొన్నారు.

### సిట్ విచారణ పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన రాస్తారోకో

కేసముద్రం,ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ చేసి విచారణ చేపడుతున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం తో పాటు మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ... ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ అని, వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన నాయకుడు కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కేసీఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం





అనుసరిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని,ప్రజల చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు ఊకంటి యాకూబ్ రెడ్డి,పార్టీ మండల మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, బిచ్యానాయక్ తండ సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్, మోడెం రవీందర్ గౌడ్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, సట్ల వెంకన్న, గుంజపొడుగు కొమ్మన్న, నల్ల కిరణ్ కుమార్, బిర్రు వెంకన్న, ఘనపారపు రమేష్, మండల యూత్ అధ్యక్షులు తొనుపునూ రి సాయి కృష్ణ, కన్నెబోయిన శ్రీనివాస్, ఆగె రాము, సంగె కిరణ్ కుమార్, చిట్యాల వీరన్న, షేక్ నజీర్, గుగులోత్ బద్రు, రమేష్, దేవేందర్, పరమేశ్వర్ తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బాల్య స్నేహితునికి ఆర్థిక భరోసా

### రూ. 32 వేలు అందజేత

### ఆ కుటుంబాన్ని ఓదార్చిన మృతుని క్లాస్మేంట్స్

గార్ల, 01 జనవరి (మేజర్ న్యూస్) అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబానికి ఆదివారం నాగదుగా రూ. 32 వేలు అందించి, అక్కున చేర్చుకున్న క్లాస్మేంట్స్. మండల పరిధి రాంపురం గ్రామానికి చెందిన నందగిరి కృష్ణ (46) అనారోగ్యంతో బాధపడుతూ.. జనవరి–26(సోమవారం)స్థానిక ఆయన నివాసంలో కనుమూశారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కుని కోల్పోయిన ఆ కుటుంబం కన్నీరు మున్నారుగా విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న మృతిని బాల్య మిత్రులు, క్లాస్మేంట్స్ చేయి చేయి కలిపి ‘స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం‘ అనే స్లోగానికి అద్దం పడుతూ..ఆర్థిక సహాయం అందించి, అక్కున చేర్చుకున్నారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో బేకరీ సలీం, మేడి రమేష్. తాళ్లూరి కొండల్, వీరబత్తిని రామకృష్ణ, జింక రవి, తాటికొండ శ్రీధర్, గజ్జి రామయ్య, ఎడవెల్లి వేణు, యాదగిరి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# అవినీతి పార్టీలను తరిమికొట్టాలి

### పరకాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

### మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టాలి

### బిజెపిజిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య: అవినీతి పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్లను తరిమికొట్టి పరకాల అభివృద్ధికి బీజేపీకి అవకాశం ఇవ్వాలని బీజేపీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాల యంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పరకాల బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్యే వ్యాపార ధోరణితో వ్యవహరిస్తూ భూ దందాలకు పాల్పడ్డారని, పరకాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు పరకాలతో ఎలాంటి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తూ అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పరకాల అభివృద్ధి జరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ చైర్మన్ గెలుపే ఏకైక మార్గం అని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త 100 మంది సైనికుల్లా పని చేసి బీజేపీ చైర్మన్ను గెలిపించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈటల రాజేందర్, బండి సంజయ్తో పాటు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం బీజేపీకి ఉందని తెలిపారు. అవినీతి పార్టీలకు చెక్ పెట్టి బీజేపీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికల్లో అధికార దాహంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థులను నిలబడనివ్వలేదని ఆరోపించారు. ప్రస్తుతం 22 వార్డుల్లో 22 మంది అభ్యర్థులను నిలబెట్టడమే బీజేపీ విజయమని అన్నారు. పార్టీలో అంతర్గత విభేదాలు లేవని, పార్టీ కోసం కష్టపడ్డ వారికే టికెట్లు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు డబ్బులతో ఓటర్లను కొంటామని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శిస్తూ, ప్రజాస్వామ్య దేశంలో ఓటర్లు అమ్ముడుపోరని స్పష్టం చేశారు. డబ్బుల బలంతో గెలవాలనుకునే పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ పరకాలను జిల్లా చేయాలనే సంకల్పం బీజేపీకి మాత్రమే ఉందని అన్నారు. పరకాల అనేక సమస్యల ఊబిలో కూరుకుపోయిందని, వాటన్నింటినీ పరిష్కరించాలంటే బీజేపీ పాలన తప్పనిసరి అని పేర్కొన్నారు. చుట్టుపక్కల నియోజకవర్గాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నా పరకాలలో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పరకాల అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ పనిచేస్తుందని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి బీజేపీ కి చైర్మన్ అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆర్ పి జయంత్ లాల్, మేగనాథ్, సంద్ర మధు ,ఎర్ర రామన్న, కూతురు రాజు, పరకాల ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, నాయకులు మార్త రాజభద్రయ్య, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణాచారి, సిరంగి సతీష్, బాసాని సోమరాజు, కుక్కల విజయ్, నారాయణదాసు, మేకల రాజ వీరు, భాస్కరాచారి, పాలకుర్తి తిరుపతి, దంచనాల కిరణ్, ముత్యాల దేవేందర్, ఆకుల శ్రీధర్ ,గిరి, మెంతుల సురేష్, పిట్ట కిషోర్ ,పైండ్ల రంజిత్, మధుకర్, కృపాకర్ రెడ్డి, దుబాసి కృష్ణ ప్రసాద్, ఉడుత చిరంజీవి, సదా రాణి, శారద ,పుల్ల రాజు తదితరులు పాల్గొన్నారు



# పురపాలక లో ప్రచార హోరు

### ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

### కాంగ్రెస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ గౌడ్



తొర్రూర్ ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పురపాలక లో ప్రచార హోరు ఊపందుకుంది.మొదటి వార్డు లోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ గౌడ్ గడప గడప ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం లెనిన్ నగర వీరముష్టి వీరభద్రేయ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందిస్తూ సుమారు 100 మంది సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా పనిచేస్తున్నందున మా పేదలకు కూడా కాంగ్రెస్ పార్టీ ద్వారానే సంక్షేమం చేకూరుతుందని ఆకాంక్షతో కాంగ్రెస్ పార్టీలో చేరి భారీ మద్దతును ప్రకటించామన్నారు. రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మా సంఘ సభ్యులం అందరం ఏకాభిప్రాయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తాళ్లపల్లి రమేష్ గౌడ్ కు మా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రావుల వీరయ్య,ఉపాధ్యక్షుడు కాటి ఎల్లయ్య, సారంగి రాజు,రమేష్,యాదగిరి,పద్మ, అంజమ్మ,చంద్రయ్య , వార్డు కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈదురు రేణుక,రమణ,చీకటి రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 1 ,మేజర్ న్యూస్ సూర్య: కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

# గీత కార్మికునికి గాయాలు



చిట్యాల, ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్: మండల కేంద్రానికి చెందిన గాజర్ల సమ్మయ్య గౌడ్ తాడిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవతస్తు జారిపడి కింద పడటంతో గాయాలైనాయి. శనివారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాద వశాత్తు జారిపడి కింద పడ్డాడు. గాయాలైన అతనిని స్థానిక ప్రభుత్వ తరలించారు. తలపై గాయలకు కుట్లు వేసి ఎంజిఏం ఆసుపత్రికి రిఫర్ చేశారు. బాధితుడుని చికిత్స నిమిత్తం పరకాలలోని లలిత నర్సింగ్ హోమ్ కు తరలించారు. తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు గాయపడిన గీత కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మండల అధ్యక్షులు సొసైటీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రాజు గౌడ్, గ్రామస్తులు కోరారు.

# ఆర్థిక సహాయం అందజేత



మహాదేవపూర్. ఫిబ్రవరి 1మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రం లో ని నల్లపోచమ్మ వాడకు చెందిన నిరు పేద పానేం రాములు మృతి చెందడంతో దహన సంస్కార కార్యక్రమాలు చేపట్టడం కోసం మహాదేవపూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు మహమ్మద్, గడ్డం స్వామి, చంద్రశేఖర్, రాజ మౌళి, రాములు, సమ్మయ్య, తదితరులు పాల్గోన్నారు.

# చెరువులో మహిళా మృతదేహం లభ్యం

### కురవి మహిళగా గుర్తింపు





కొత్తగూడ ఫిబ్రవరి 01 (మేజర్ న్యూస్ ( సూర్య): కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గత 20 రోజులుగా గ్రామంలో ఉంటున్న ఓ మహిళ చెరువులో శవమై కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకివెళితేమహబూబాబాద్ జిల్లా కురవి గ్రామానికి చెందిన మండల వెంకటమ్మ (38), తన భర్త రవితో కలిసి సుమారు 20 రోజుల క్రితం కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి గ్రామానికి వచ్చారు.పోగుళ్లపల్లిఊరి అవతల గుడిసె వేసుకొని ఇద్దరు పిల్లలతో కలిసి భిక్షన చేస్తున్నారు. వీరు చెంచు సామాజిక వర్గానికి చెందిన వారు వీరు బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉండగా ఒక కుమార్తెకు ఇప్పటికే వివాహం జరిగింది.ఆదివారం రోజున ఉదయం ఆర్థిక ఇబ్బందుల గురించి భార్య భర్తల మధ్య మనస్పర్ధాలు తలెత్తగా భర్త భిక్షాటనకు వెళ్ళిన సమయం చూసిపోగుళ్లపల్లి ఊరి దగ్గర్లో ఉన్న కోమటి కుంట చెరువులో క్షణావేశంలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తమ్ముడు బాదే ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.



# ఆర్టీసీ అట్టర్ ప్లాప్

**దుమ్మెత్తి పోస్తున్న మేడారం భక్తులు**

**బస్సులు లేక గంటల తరపడి పడికాపులు**

**రెండు రోజులగా ఇదే తంతు**



మంగపేట/మేడారం, ఫిబ్రవరి 01, సూర్య(మేజర్ న్యూస్): మేడారంలో భక్తుల ప్రయాణం నరకంలా మారింది. తల్లుల దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్లేందు భక్తులకు సరిపడా బస్సులు లేకపోవడంతో సుమారు 10 గంటల పాటు బస్ స్టాండ్ లోనే పడికాపులు కాస్తున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి బస్సులో వచ్చినప్పటికీ ఆర్టీసీ అనుకున్న రీతిలో తిరుగు ప్రయాణంకై బస్సులు నడిపించకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల నుంచి ఇదెతంతు కొనసాగుతుండటంతో ఆర్టీసీ పై ప్రయాణికులు దుమ్మెత్తి పోస్తున్నారు. సహనం కోల్పోయిన పలువురు ప్రయాణికులు సుమారు గంట పాటు రోడ్డుపై బారికెట్లు అడ్డుగా పెట్టి ఆర్టీసీ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పోలీసులు జోక్యం చేసుకోని నచ్చజెప్పడంతో ప్రయాణికులు సద్దుమనిగారు.

## సిట్ నోటీసులు కక్ష రాజకీయాల పరాకాష్ట

**చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే**



నడికుడ ఫిబ్రవరి మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్ కు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ, పరకాల నియోజకవర్గం నడికుడ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయిన కేసీఆర్ పై అక్రమ కేసులు, సిట్ నోటీసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన నాయకుడిని లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వా మ్యంపై నేరుగా దాడి చేయడమేనని ఆయన ఆరోపించారు.పాలనలో రెండేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేని సీఎం అనుముల రేవంత్ రెడ్డి , పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాన్ని అణిచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. సిట్ నోటీసులు చట్ట పరమైనవి కావని, పూర్తిగా రాజకీయ ప్రేరణతో కూడినవేనని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేసీఆర్ గారిపై జారీ చేసిన సిట్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కక్ష రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ సహించరని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ కార్డు తెచ్చిన బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మరు

**బీఆర్ఎస్ తెలంగాణాకు బాకీ**

**జూబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు వారిని తిప్పికొట్టారు**

**పార్టీ మాటే శిరోధార్యం- ప్రతిపక్షాల మాటల్లో పడొద్దు**

**సర్వేల మేరకే అభ్యర్థుల ఎంపిక**

**రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

మరిపెడ,ఫిబ్రవరి 01,మేజర్ న్యూస్(సూర్య):బిఆర్ఎస్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మె పరిస్థితుల్లో లేరని,కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ జూబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేసి బొక్కబోర్లా పడ్డారని,బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజానికానికి బాకీ ఉన్నారని రవాణా,బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఏ కార్డు తెచ్చిన బిఆర్ఎస్ ను ప్రజల నమ్మే పరిస్థితి లేదన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ చెప్పిన హామీలు అమలు చేసిందా అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందించి సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్ కోసం గత గవర్నమెంట్ లో ప్రజలు తిరిగి చెప్పులు అరిగిపోయిన సంగతి తెలిసింది అని గుర్తు చేశారు. మరో వైపు కేంద్ర బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ కు ఒక న్యాయం తెలంగాణ ఇంకో న్యాయంలా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు. మరిపెడ మున్సిపాలిటీతో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ అభ్యర్థులు గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ మాటే శిరోధార్యంగా పని చేయాలని,సర్వేల ఆధారంగానే టికెట్లు నిర్ణయిస్తామన్నారు.పార్టీకి నష్టం చేస్తే ఏ కార్యకర్తను ఉపేక్షించేది లేదన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ కి ఉనికి లేకుండా పోతుందనే కాంగ్రెస్ పార్టీ నాయకులను రెచ్చగొట్టి పార్టీకి నష్టం వచ్చేలా చేస్తున్నాతన్నారు.పార్టీకి కట్టుబడి ఉండి సమన్వయంతో పనిచేస్తే భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.29 రాష్ట్రాలలో ఏ రాష్ట్రం కూడా పేద ప్రజలకు సన్న బియ్యం ఇవ్వడం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడి కడుపునిండా అన్నం తినే విధంగా ఉండాలనే సన్నబియ్యం ఇస్తున్నామన్నారు.ప్రజల ఆధారణ మేరకే పోటీ తత్వం పెరిగిందనిసమన్వయంతో పని చేస్తే గెలిచే అవకాశం ఉందన్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని మెజార్టీ లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి,జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాబోధీన్, కాంగ్రె నాయకులు పాల్గొన్నారు.



# పరకాల పట్టణంలోని దళిత వాడలను మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తాం

**దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాల పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన**

**ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి**



పరకాల, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలోని దళితవాడలను మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన మాదిగ కుల ఆత్మయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దళితులు ఎప్పుడూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గడిచిన శాసనసభ ,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి తల్లి సోనియా గాంధీ చేసిన కృషి మరువలేనిదని, దళితుల అభ్యున్నతి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీలుగా అభివృద్ధి చేస్తామని, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు పకడ్బందీగా కల్పిస్తామని తెలిపారు. దళితులను నిలువెత్తున మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని, తెలంగాణ కాపలా కుక్కగా ఉంటానని చెప్పిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత దళితులను మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ పాలనలోనే నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్ కు సిట్ నోటీసుల పై నిరసన

### తెలంగాణ సమాజం కేసీఆర్ వెంటే ఉంది
### ప్రజాస్వామ్యం పై రాజకీయ కక్ష సాధింపే
### రోడ్డు పై బయట ఇంచి నిరసన తెలిపిన
### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ

కొడకండ్ల,ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య): బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ పేరుతో ఇబ్బంది పెడుతుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ ఆరోపించారు.కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద రహదారిపై సిట్ విచారణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామోజీ మాట్లాడుతూ బిఆర్ఎస్





వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పాలకుర్తి ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆదేశాల మేరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు, తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తుందని, ప్రాణాలకు తెగించి కొట్లాడిన కేసీఆర్ ను బద్నాం చేస్తుందని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ప్రభుత్వం తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజం కేసీఆర్ వెంటే ఉన్నదని, రాజకీయ వేధింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.కార్యక్రమంలో నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము, ఆసిఫ్, ఏడునుతుల ఉప సర్పంచ్ ఎలికట్టే సోమన్న, కొడకండ్ల ఉపసర్పంచ్ ఎండి షన్న, జీబి తండా సర్పంచ్ వీరన్న, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మద్ది మేడారం జాతర హుండీల లెక్కింపు

నల్లబెల్లి ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని నాగరాజు పల్లె శివారులో జరిగిన శ్రీ మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతర హుండీలను ఆలయ ఇన్చార్జి సత్య నారాయణ ఆదివారం జాతర నిర్వాణ కమిటీ సభ్యులు, ఎండోమెంట్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీ లెక్కింపులో కరెన్సీ నోట్లు వచ్చాయని తెలిపారు.దేవదాయ శాఖ ఇన్చార్జి సత్యనారాయణ, ట్రస్ట్ చైర్మన్ రాజేష్, ఆలయ పూజారి నాగరాజు, సర్పంచ్





లలిత ఆధ్వర్యంలో 6 హుండీలను లెక్కించగా మొత్తం 1,78,173 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. గత ఏడాది 1,60,000 ఆదాయం సమకూరగా ఈ ఏడాది ఆదాయం పెరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ఆలయ పూజారులు నాగరాజు హరిశ్రిష్ణ కార్యక్రమంలో మామిండ్ల వీరయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి,నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘునా, పంచాయతీ కార్యదర్శి సెక్రటరీ విష్ణు, చిట్యాల ఉపేందర్ రెడ్డి,యూత్ నాయకులు వివిధ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యుడు చేతిలో వజ్రాయుధం.!



### ఆర్టీఐ క్యాలెండర్ ఆవిష్కరణలో...కొయ్యూర్ ఎస్ఐ నరేశ్

మల్హార్, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య : సామాన్యుడు అర చేతిలో సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధమని కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ అన్నారు.యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాలెండర్ 2026ను ఆదివారం కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఎస్-2రాజన్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడారు పాలనలో పారదర్శకత,జవాబుదారితనం ఉండాలని,అవినీతి నిర్మూలనకు దోహద పడుతుందని,సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం అన్నారు.


ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్,ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల,కుమార్ యాదవ్,మండల సభ్యుడు రాజ సమ్మయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 01(మేజర్ న్యూస్ సూర్య ): కెసిఆర్ పై కక్షసాధింపు చర్యలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోవాలని లేని యెడల తెలంగాణ ప్రజలు తగిన బుద్ది చెప్తారని కన్నాయిగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ప్రస్తుతం ఎమ్మెల్యే కెసిఆర్ కి సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి, విచారణ పేరుతో రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని అన్నారు. సిట్ విచారణ నేపథ్యంలో కన్నాయిగూడెం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం సుబ్బుల సమ్మయ్య మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దూకుడికి భయపడి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పెట్టకుండా మున్సిపల్ ఎన్నికల్లో లబ్ది పొందడానికి కెసిఆర్ కుటుంబంను సిట్ పేరుతో వేదిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా, నైనీ బొగ్గు గనుల కుంభకోణాలు ఎక్కడ బయట పడతాయోనని సిట్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పెద్దల అవినీతిపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నేతలను సిట్ పేరుతో వేదించడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా సీనియర్ నాయకులు కావిరి చిన్ని కృష్ణ, మండల సీనియర్ నాయకులు పూజారి కిషోర్, మఠం వెంకటేష్, చిలుముల రాంబాబు, యువజన నాయకులు దుర్గం రాజేష్, యూత్ అధ్యక్షులు నరెడ్ల అశోక్, గూర్రేవుల మాజీ సర్పంచ్ పూజారి లలిత శ్రీనివాస్, తొంగలి సుమన్, బొమ్మరాజు శ్రీను,పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సూర్యాపేట - దుద్దెడ
## రహదారి పనులను పరిశీలిన
### నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ




లింగాలఘణపురం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్ (సూర్య) : సూర్యాపేట నుండి దుద్దెడ వరకు కొనసాగుతున్న నేషనల్ హైవే రోడ్డు పనులను సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మరియు ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను కోరారు. ముఖ్యంగా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా గ్రామాల అభివృద్ధి వేగవంతం అవుతుందని, ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే ప్రయాణికుల ఇబ్బందులు తొలుగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు నల్ల విల్సన్, బత్తిని వేణు గౌడ్, గొరిగే సాయిలు, నాయకులు జిగురు ఉపేందర్, దామెర లక్ష్మణ్ మరియు ఇతర కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కాదు రాక్షస పాలన

### సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

### బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత



మహబూబాబాద్ సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 01మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు రాక్షస పాలన కొనసాగుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు.సోమవారం మాజీ ముఖ్య మంత్రి కలవకుంట్ల చంద్రశేఖర రావును సిట్ విచారణ పేరుతో నోటీస్ ఇవ్వడంతో జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బైకురాలు నిర్వహించి, స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదవులే శాశ్వతం అనుకుంటే ఇప్పుడే గద్దనెక్కెటోల్లని రాజకీయ ఓనమాలు నేర్చుకున్నప్పుడే 2005లోనే తెలంగాణ కోసం కేంద్ర మంత్రి పదవిని గడ్డి పరకాల లెక్కచేయకుండా వదిలేసినాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా రాష్ట్ర సాధన కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించి సిట్ పేరుతో విచారణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో విశ్వాసం కోల్పోయారని గ్రామాను స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ కార్యకర్తలే గుసగుసలాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా ప్రజలకు చేరలేదన్నారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఈ ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్రావు,మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ నిరసన

### ప్రధాన రహదారిపై ఆందోళన



గణపురం రూరల్, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తూ గణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. ఆదివారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశంతో మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దెత్తున ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుమారు గంటకు పైగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొలసాని లక్ష్మీ నరసింహరావు, మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి₹ మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే మాజీ ము ఖ్యమంత్రి కేసీఆ్ప అక్రమ కేసులు, సిట్ నోటీసులతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిపై ఇలాంటి కుట్రపూరిత రాజకీయాలు సిగ్గుచేటని, ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిన రేవంత్ సర్కార్ ప్రజల దృష్టిని మరల్చేందుకే ఇలాంటి డ్రామాలకు తెరలేపుతోందని అన్నారు. ఇలాంటి చర్యలకు ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ను ఇబ్బంది పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని, అవసరమైతే మరో ఉద్యమానికి సిద్ధమవుతామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్పంచులు ఉడుత సాంబయ్య తోట రాకేష్ కొడారి హైమ ధనంజయ్ గ్రామ కమిటీ అధ్యక్షులు హఫీజ్ వెంకటేష్ కృష్ణ రాజ్ కుమార్ గాద శేఖర్ రాం నరసింహారావు మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి నాయకులు భైరగాని కుమారస్వామి డాక్టర్ జానయ్య మార్త శీను పేరాల దేవేందర్రావు పెంచాల రవీందర్ పల్లె వేణి సదయ్య గాజర్ల చింటూ గౌడ్ వీసం భరత్ రెడ్డి బొట్ల స్వామి పాపిరెడ్డి మన్నుర్తి భద్రయ్య కొడారి ఓదెలు పేరాల భాస్కరరావు ఆకుల తిరుపతి నల్లబెల్లి సంపత్ రావు తిప్పని విష్ణు పబ్బ రవి మామిండ్లసాంబయ్య జయపాల్ కొత్తపల్లి కుమార్ జంజర్ల రాకేష్ రామకృష్ణ వాజిద్ అభి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.






### ప్రతాపచారి చిత్రపటానికి నివాళులు

### అర్పించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం,ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురుసోజు ప్రతాపచారి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆదివారం దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని ప్రతాపచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రతాపచారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, గ్రామ సర్పంచ్ ధరావత్ యమునా సుమన్ నాయక్, మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంతరావు,గుగులోతు వీరన్న,వార్డు సభ్యులు తాడూరి కవిత ఉమేష్, మాజీ ఎంపీటీసీ దరావత్ రవి నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ ఊకంటి సారంగ రెడ్డి, సపావట్ వీరన్న, గుగులోత్ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ పై కాంగ్రెస్ కక్ష్య సాధింపు చర్యలు

### పలువురు బిఆర్ఎస్ నాయకుల అరెస్టు



మల్హార్, ఫిబ్రవరి 01 మేజర్ న్యూస్ సూర్య : రాజకీయ కక్షతోనే కేసీఆర్ కు సీట్ నోటిసులు జారీ చేసి కాంగ్రెస్ సర్కార్ వేధింపులకు గురి చేస్తుందని మల్హార్ రావు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ, మంథని బిఆర్ఎస్ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్ల హనుమాన్ సెంటర్లో బైఠాయించి నిరసన తెలిపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం రాజకీయంగా కక్ష సాధిస్తూ మున్సిపల్ ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తున్నట్లు వారు విమర్శించారు. అనంతరం కొయ్యూరు పోలీసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, నాయకులు వాల యాదగిరి రావు, యండి తాజోద్దీన్, బూడిద మల్లెష్, అవిర్నేని పురుషోత్తం రావు, పులిగంటి రాములు, బూడిద మల్లెష్, అక్కినవేని సమ్మయ్య, సాంబయ్య, ఇనుముల సతీష్, నౌళ్ళ సంపత్, నార రమేష్, అయుబోద్దిని, బూడిద సతీష్, మంథని సమ్మయ్య, ఆగయ్య, బండ రాజు, శేనం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ పై పెట్టిన సీట్ కేసు ప్రజాస్వామ్యంపై రాజకీయ కక్షే

## ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు

## రోడ్డుపై ధర్నాలో బైఠాయించిన బిఆర్ఎస్ నేతలు



నెల్లికుదురుఫిబ్రవరి1మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై సీట్ కేస్ పెట్టడంఅనేది కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసి,ప్రజాస్వామ్యం రాజకీయ కక్షతో దాడి చేయడం అనిఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు.ఆదివారం బిఆర్ఎస్ పిలుపుమేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోటిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డిఅధ్యక్షతననల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ధర్నాను చేపట్టారు.ఈ నిరసన ధర్నాకు మద్దతుగా ఎమ్మెల్సీతక్కెళ్ళపల్లి రవీందర్రావు పాల్గొనికెసిఆర్ పై పెట్టిన కేసును ఖండిస్తూన్నామనిరోడ్డుపై బైఠాయించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాజకీయ కక్షతోకెసిఆర్ పై నిరాధార పూర్వకంగాకేసులుపెట్టి పీడిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చినప్పటినుండి కాలేశ్వరంపైకేసులుపెట్టిని వేదికతయారు చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో సిబిఐకి అప్పజెప్పడం జరిగిందని అన్నారు.ఏదో ఒక విధంగా డిఆర్ఎస్ బురదజల్లే ప్రయత్నం చేయడానికి నానా ఇక్కట్లు పడుతున్నారని,ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజా నాయకుడైన కేసీఆర్ని ఎవరు ఏం చేయలేరని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యాసం రమేష్,ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,వివిధగ్రామాల సర్పంచులు బండి శ్రీనివాస్,బోడ నరసింహ నాయక్,వడ్లకొండ రాధయాకయ్య,మంలనాయకులుబత్తిని అనిల్, ఎర్రబెల్లి నవీన్ రావ్,పులిరామచంద్రు,వీరగాని మల్లేశం, ఎండిరెహమాన్, భీముడు నాయక్,బొజ్జ్య నాయక్, హనుమంతు,వివిధ బిఅర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లుమురళి,గొట్టుముక్కల ఆదిరెడ్డి,పాశంరమేష్, మంద అశోక్ ,మండలయూత్ అధ్యక్షులు హెచ్ అశ్విన్,పట్టణ ప్రధానకార్యదర్శి వరిపెల్లి వెంకటేష్,నాయకులుబొల్లెపల్లి శ్రీనివాస్, ఆకులమల్లేశం ,ఆకులవెంకటేష్ ,రమేష్,కీమా నాయక్,బొడ్డు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నడక ఆరోగ్య ప్రాధాన్యంపై పాట విడుదల

హసన్ పర్తి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ (సూర్య): కిట్స్ వాకర్స్ అసోసియేష జిబిఎన్ ఆధ్వర్యంలో వాకర్స్ మిత్రులు గేయ రచయిత గాయకుడు మసన కుమార్ అద్భుతంగా రచించి చిత్రీకరించిన పాటను, అసోసియేషన్ అధ్యక్షుడు బొక్క కుమార్ ఆదివారం విడుదల చేయడం జరిగినది .ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. నడక సర్వరోగ నివారిణి అని కలుషితమైన వాతావరణము ఆహారం వలన మానవ జీవనం అనేక ఆరోగ్య సమస్యలతో సతమతమైపోతున్నామని చిన్న వయసులోనే గుండెపోటుతో మరణాలు సంభవిస్తున్నాయని బిపి,షుగర్ ఇతర వ్యాధులు పట్టిపీడిస్తున్నాయని దీనికి పరిష్కారం మార్గం నడక ఒక్కటే అని డాక్టర్లు సూచిస్తున్నారన్నారు. ఆరోగ్య భారతాన్ని సాధించాలంటే ఏకైక పరిష్కార మార్గం నడకేనని అందుకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరూ,కిట్స్ మైదానంలో గత 20 సంవత్సరములుగా నడుస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నామని మసనకుమార్ వాకర్ చక్కటి నడక ఆరోగ్య ప్రాధాన్యాన్ని వివరిస్తూ పాటను రచించి చిత్రీకరించిన దృశ్య కావ్యాన్ని విడుదల చేయడం చాలా సంతోషం కలిగిస్తున్నదని ఈ పాటను స్ఫూర్తిగా తీసుకోవాలని మనందరం ఐకమత్యంతో ప్రతిరోజు



గ్రౌండ్ కు వచ్చి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపినారు. గేయ రచయిత మసన కుమార్ మాట్లాడుతూ.. నేను రాసిన ఈ పాటను మన కిట్స్ వాకర్స్ అసోసియేషన్ మిత్రులందరికీ యూట్యూబ్ ఛానల్ ద్వారా వీక్షించి విని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, గుండ మీది విజయ మోహన్ మురాల శంకర్రావు ఆకుల సదానందం ,కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి , చకిలం చంద్రశేఖర్,వీసం అనిల్,రవి కుమార్, భాస్కర్, రాజేందర్, సత్యనారాయణ,వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షతోనే కేసీఆర్‌కు సిట్ నోటీసులు

## కాంగ్రెస్ డ్రామాలు మానాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ సూర్య: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు డా. బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ మాట్లాడుతూ, రాజకీయ ప్రతీకారంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలు లేని కేసులు పెట్టుతోందని విమర్శించారు.ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ డ్రామాలకు పాల్పడుతోందన్నారు. ఇలాంటి చర్యలకు బీఆర్ఎస్ శ్రేణులు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ నిరసనలో పార్టీ నాయకులు, నాగెల్లి ప్రకాష్ కక్కెర్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కోటి సామల దేవేందర్ మాజీ ఎంపిటిసి జయరాజ్ రాజు.ప్రజాప్రతినిధులు, యువజన మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# యశ్వంత్ మరో సాహసం

## ఒడిశాలోని ఎత్తైన డియోమాలి పర్వతారోహణ

## పర్వతంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన తెలంగాణ గిరిజన బిడ్డ



మరిపెడ,ఫిబ్రవరి 01,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యా తండాకు చెందిన భూక్య రామ్మూర్తి–జ్యోతి దంపతుల కుమారుడు భూక్యా యశ్వంత్ ఒడిశాలోని ఎత్తైన శిఖరం డియోమాలి పర్వతాన్ని (1,672 మీటర్లు) శనివారం



విజయవంతంగా అధిరోహించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి శభాష్ అనిపించుకున్నాడు. భారతదేశంలోని 28 రాష్ట్రాలలోని ఎత్తైన శిఖరాలను ఏడు శిఖరాలను అధిరోహించాలనే తన లక్ష్యంతో మరో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. భారతీయ యువతలో సాహస క్రీడలు,శారీరక దృఢత్వం మరియు మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించే లక్ష్యంతో యశ్వంత్ దేశవ్యాప్తంగా ఎత్తైన పర్వతారోహణ ప్రచారంలో భాగంగా డియోమాలి యాత్ర జరిగింది.ఈ విజయంతో యశ్వంత్ ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్,మిజోరం, త్రిపుర,అస్సాం,రాజస్థాన్ మరియు ఒడిశాలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించారు. 28 స్టేట్స్ హై పాయింట్స్ ఛాలెంజ్ను పూర్తి చేసే దిశగా తన స్థిరమైన పురోగతిని కొనసాగిస్తున్నారు.యశ్వంత్ అనేక సవాలుతో కూడిన అంతర్జాతీయ ఎత్తైన యాత్రలను విజయవంతంగా పూర్తి చేశాడు,వాటిలో దక్షిణ ఆఫ్రికా టాంజానియాలోని కిలిమంజారో పర్వతం (5,895 మీటర్లు),రష్యాలోని మౌంట్ ఎల్బ్రస్ (5,642 మీటర్లు),ఆస్ట్రేలియాలోని మౌంట్ కోస్సియుస్కో (2,228 మీటర్లు),నేపాల్ లోని మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5,364 మీటర్లు), లడఖ్ లోని మౌంట్ కాంగ్ యాట్సే 2 (6,250 మీటర్లు), అరుణాచల్ ప్రదేశ్ లోని మౌంట్ గోరిచెన్ (6,488 మీటర్లు) ఎత్తైన పర్వతాన్ని అతి పిన్న వయస్కుడు యశ్వంత్ విజయవంతంగా అధిరోహించాడు.ఈ విజయాలు భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎత్తైన,అత్యంత సవాలుతో కూడిన శిఖరాలను అధిరోహించడంలో యశ్వంత్ నిబద్ధతను తెలియజేస్తున్నాయి. విజయవంతమైన అధిరోహణ తర్వాత తన ఆలోచనలను పంచుకుంటూ,ప్రతి శిఖరాగ్ర సమావేశం బలపరుస్తుందని పేర్కొన్నాడు.యశ్వంత్ తన జాతీయ,అంతర్జాతీయ పర్వతారోహణ ఆశయాలను సాధించడానికి దగ్గరగా వెళుతున్న కొద్దీ రాబోయే యాత్రలకు తన సన్నాహాలు కొనసాగిస్తున్నాడు.